నేటి నుంచి నెహ్రూ మెమోరియల్ స్కూల్ బంద్

దేశాయిపేటలో ప్రభుత్వ సహాయక నెహ్రూ మెమోరియల్ స్కూల్

పోచమ్మమైదాన్, జనవరి 31: వరంగల్ దేశాయిపేటలోని ప్రభుత్వ సహాయక నెహ్రూ మెమోరియల్(ఎయిడెడ్) పాఠశాలను శనివారం మూసివేయనున్నారు. ఆరు దశాబ్దాల నుంచి వెలుగొందిన స్కూల్ నేడు మూతపడే స్థాయి చేరుకుంది. ఈ పాఠశాలలో రెగ్యులర్ హెడ్‌మాస్టర్‌గా పని చేస్తున్న వద్దిరాజు వెంకటేశ్వర్‌రావు శుక్రవారం ఉద్యోగ విరమణ చేయడంతో ఈ పాఠశాలకు ఉపాధ్యాయులు కరవయ్యారు. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలును ఇతర పాఠశాలకు పంపిస్తుండడంతో ఇక్కడ విద్యార్థులు పక్కనే సర్కార్ బడిలో అడ్మిషన్స్ తీసుకోనున్నారు. 1964లో ఏర్పాటు చేసిన నెహ్రూ మెమోరియల్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో తొలుత 12 మంది రెగ్యులర్ ఉపాధ్యాయులు, ఆరుగురు డిప్యూటేషన్‌పై వచ్చిన ఉపాధ్యాయులు ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు బోధించారు. రానురాను ఒక్కొక్కరు విరమణ పొందుతుండడం, తిరిగి ఉపాధ్యాయులను భర్తీ చేయకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. చివరకు ఐదో తరగతి వరకు కుదించారు. హెడ్‌మాస్టర్ కూడా రిటైర్ కావడంతో బడికి తాళం వేయాల్సి వచ్చింది. విద్యార్థులు నష్టపోకుండా పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు పంపే ఏర్పాట్లను విద్యాశాఖ చేసింది. అయితే, నెహ్రూ మెమోరియల్ స్కూల్ భవనాన్ని ఇక నుంచి దేనికి ఉపయోగిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.

చేనేత మగ్గాల ద్వారా నూతన ఉత్పత్తులు

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

పోచమ్మమైదాన్, జనవరి 31: నేషనల్ హైండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా చేనేత మగ్గాల ద్వారా కార్మికులు నూతన ఉత్పత్తులు చేయనున్నారని టెస్కో డీఎంవో బొట్టు వెంకటేశ్వర్లు అన్నారు. కొత్తవాడలోని మట్టెవాడ చేనేత సహకార పారిశ్రామిక సంఘంలో శుక్రవారం సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో మట్టెవాడ, దయానంద క్లస్టర్లను ఏర్పాటు చేశామని, వీటి పరిధిలో ఉన్న 12 చేనేత సంఘాలకు నూతనంగా మగ్గాలు, పరికరాలు అందజేయనున్నామని తెలిపారు. వీటి ద్వారా కార్మికులు యోగా మ్యాట్స్, లెనిన్ షర్టింగ్స్ తయారు చేస్తారన్నారు. సమావేశంలో ఏడీవో సుధీర్‌కుమార్, సీడీలు రమేష్, స్వప్న, సంఘం పర్సన్ ఇన్‌చార్జి కొలిపాక మదనయ్య పాల్గొన్నారు.

BEFORE THE CO-OPERATIVE TRIBUNAL AT WARANGAL.

I.A No. 73 of 2024
C.T.A No.7 of 2024

Between
Sahakarnagar Co-operative Housing Society Ltd, Warangal through its President M.Sri Ram Reddy .
...Appellant

AND
Joint Registrar/District Co-operative Office, Hanamkonda District & Others
...Respondents

To,
1.B.Ramadevi W/o Prakash Reddy, Aged about 55 years, Occ: Housewife, R/o:-H.No 1-9-1130, Sahakarnagar, Hunter Road, Hanamkonda.
2. A.Chandrashekar S/o Mahadev Aged about 66 years, Occ: Retired Employee, R/o H.No 1-9-1129/1, Sahakarnagar Colony, Hunter road, Hanamkonda.

NOTICE

Take Notice that above named appellant has filed petition under Order I Rule 10 CPC to implead you as respondents in the appeal CTA 7/2024 on the file of this Tribunal vide I.A No.73 of 2024 in CTA 7/2024 and the Hon'ble Tribunal has fixed date i.e 19-02-2025 for your appearance in person or through an Advocate. Copy of the Petition can be obtained from the Office of Tribunal on your appearance on 19-02-2025 and failing your appearance on said date, the proceedings would proceed as per law.

BHAGWANDAS MANDHANI,
By Order ADVOCATE FOR APPELLANT.

విద్యార్థిని ఆత్మహత్య

నందిని(ఫైల్)

వర్ధన్నపేట, జనవరి 31: పాఠశాలకు వెళ్లాలని తల్లిదండ్రులు మందలించడంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రాంధాన్‌తండాలో జరిగింది. తండావాసుల కథనం ప్రకారం.. తండాకు చెందిన గుగులోత్ ధనుంజయ్, కాంతమ్మకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉనారు. నందిని(12) పర్వతగిరి మండలం తుర్కలసోమారంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నది. గత సంక్రాంతికి ఇంటికి వచ్చి తిరిగి హాస్టల్‌కు వెళ్లడం లేదు. స్కూల్‌కు వెళ్లాలని తల్లిదండ్రులు మందలించారు. మనస్తాపం చెందిన విద్యార్థిని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. దీంతో తండాలో శుక్రవారం విషాదఛాయలు అలుముకున్నాయి.

పృథ్వి అస్సెట్ లీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
సమాహిత & కార్పొరేట్ కార్యాలయం: డి.నం.1-55, 4వ అంతస్తు, "రాజ ప్రాసాదము", వింగ్ -I, మసీదు బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84. CIN: U67120TG2007PLC053327
టెలి: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301, ఇ మెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

M/s. MSR మెగా బయో పవర్ లిమిటెడ్ యొక్క భాతాలో సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు సీల్డు టెండర్లు-సహిత-వేలం కోరుతూ ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన (రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

M/s. MSR మెగా బయో పవర్ లిమిటెడ్ నుండి 31.12.2024 **నాటికి రూ. 136,93,07,939/- (ఒక వంద ముప్పై ఆరు కోట్ల తొంభై మూడు లక్షల ఏడు వేల తొమ్మిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో **M/s. పృథ్వి అస్సెట్ లీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్** (PARAS)కు బకాయి రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీ, సమయం మరియు ప్రదేశంలో **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదిక సీల్డు టెండర్లు- సహిత -వేలం విధానం ద్వారా SARFAESI చట్టంలోని నిబంధనల క్రింద దిగువ సంతకందారుచే దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు విక్రయించబడతాయని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది.

స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఐటం నం.1

రిజర్వు ధర Rs.1,80,00,000/-	బయానా డిపాజిట్: Rs.18,00,000/-

ఎమ్.వసంతకు చెందిన, సబేదారి (హంటర్ రోడ్), హన్మకొండ, వరంగల్ జిల్లా, వద్ద గల సర్వే నెం.1005 విస్తీర్ణం 500.55 చ.గజాలు, భాళీ భూమి MPL No.1-7-65 (కొత్తది), 1/685/1 (పాతది), తూర్పు: 15' వెడల్పు రోడ్, పడమర: బిలికీజ్ బేగం ప్లాట్, ఉత్తరం: అబ్దిద జహాన్ ఇల్లు, దక్షిణం: రోడ్.

ఐటం నం.2

రిజర్వు ధర Rs.2,75,00,000/-	బయానా డిపాజిట్: Rs.27,50,000/-

పి.నర్మదకు చెందిన, సహకార్ నగర్, హన్మకొండ, వరంగల్ జిల్లా, వద్ద గల సర్వే నెం.1000, భూమి విస్తీర్ణం 494 చ.గజాలు (247+247) మరియు బిల్డింగ్ విస్తీర్ణం GF: 2044.50 చ.అ. మరియు FF: 1609.50 చ.అ., ఇం.నెం. 1-9-1141, నివాస ఆస్తి ప్లాట్ నెం.91 & 92. ప్లాట్ నెం.91 (247 చ.గజాలు) సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.106, పడమర: 33' రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.92, దక్షిణం: ప్లాట్ నెం.90. ప్లాట్ నెం.92 (247 చ.గజాలు) సరిహద్దులు: తూర్పు: నర్సయ్య ప్లాట్ నెం.105, పడమర: 33' రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.63 కె.సరోజినికి చెందినది, దక్షిణం: ప్లాట్ నెం.91.

తాకట్టు రుణభారాలు/ లిటిగేషన్ లిస్ట్: లేవు
అమ్మకం వివరమైన నియమ నిబంధనల కొరకు **M/s. పృథ్వి అస్సెట్ లీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్** వెబ్‌సైట్ అనగా www.paras.org.in/tendersలో ఇవ్వబడిన లింక్‌ను రిఫర్ చేయండి. షెడ్యూల్ ఆస్తుల అమ్మకం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ http://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్-వేలం అమ్మకం ద్వారా నిర్వహించబడును. ఇవేలం తేది, బిడ్ ఫారం దాఖలుకు చివరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంపుదల మొత్తం మరియు ఇవేలం సమయం వివరాలు దిగువ తెలియజేయబడినవి.

వేలం తేది	ఐటం నం.	బిడ్ పెంపుదల మొత్తం	వేలం సమయం
06.03.2025	1	Rs.25,000/-	11.00 A.M.
	2	Rs.25,000/-	11.00 A.M.

* ఇ-వేలం సమయం ప్రతీసారి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజ్‌తో అనగా వేలం ముగింపులోగా బిడ్ వేసినచో ఇ-వేలం ముగింపు సమయం ప్రతీసారి 5 నిమిషాలకు పొడగించబడును.
సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ http://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్-ఇ-వేలంలో పాల్గొనవల్సిందిగా సాధారణ ప్రజలను కోరడమైనది. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెసర్స్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించు వ్యక్తులు: 1) శ్రీ ధరణి కృష్ణ, సంప్రదించు నెం.9948182222, ఇమెయిల్ ఐడి: 1) dharani.p@c1india.com & 2) andhra@c1india.com.
కాగోరు కొనుగోలుదారులు/ బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com మరియు www.paras.org.in/tendersను చూడండి మరియు వారి బిడ్ ఫారాలు దాఖలు చేసే ముందు మరియు ఇ-వేలం అమ్మకం ప్రాసీడింగ్స్‌లో పాల్గొనుటకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, ప్రాసీజర్, ఇ-వేలం ఆన్‌లైన్ శిక్షణా కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవచ్చును. పాల్గొనువారు దిగువ తెలిపిన సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఇ-ఆక్షన్ కలెక్షన్ అకౌంట్‌కు క్రెడిట్ అయ్యేల RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా బయానా మొత్తాన్ని డిపాజిట్ చేయవలెను:

అకౌంట్ నం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	M/s. పృథ్వి అస్సెట్ లీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బ్రాంచ్	మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, పంజాగుట్ట, హైదరాబాద్
IFSC Code	UBIN0577901

కాగోరు బిడ్డర్లు పైన వేలం టేబుల్‌లో తెలిపిన చివరి తేదిన లేదా ఆలోగా ఆవశ్యక వివరాలు అనగా బయానా డిపాజిట్ రుజువు, PAN కార్డ్, ఆధార్, చిరునామా మరియు ఐడి ప్రూఫ్‌తో బిడ్ ఫారాలను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను.
కాగోరు బిడ్డర్లు దిగువ తెలిపిన చిరునామా వద్ద 05.03.2025న సా.5.00 గం.కు లేదా ఆలోగా చేరు విధంగా దిగువ సంతకందారుకు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా పై డాక్యుమెంట్ల సెల్ఫ్-అటెస్టెడ్ కాపీలతో సహా పూర్తి చేయబడిన బిడ్ ఫారం హార్డ్ కాపీని పంపవలెను:
శ్రీ కె.వి.రామకృష్ణ ప్రసాద్, అధీకృత అధికారి, **M/s. పృథ్వి అస్సెట్ లీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్**, డోర్ నెం.1-55, 4వ అంతస్తు, రాజ ప్రసాదము, మజీద్ బండ్ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-500084. పోస్టల్ ఆలస్యం అనుమతించబడదు.
కాగోరు బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనే ముందు ఆస్తులను సందర్శించి మరియు ఆస్తి వివరాలకు గురించి తమకుతాము సంతృప్తి చెందవలెను మరియు సంబంధిత ఎస్ఆర్ఒ వద్ద దానిని నమోదు చేసుకోగలగాలి.
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 24.02.2025 ఉ.10.00 గం.నుండి మ.2.00 గం.మధ్య.
వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు సంప్రదించండి: శ్రీ మహమ్మద్ యాసీన్, సీనియర్ మేనేజర్ (లీగల్ &రిజొల్యూషన్) మొబైల్ నెం.91-7032806200, ఆఫీస్ ల్యాండ్ లైన్ నెం.040-41413341, ఇమెయిల్: yaseer@paras.org.in లేదా శ్రీ వి.ఉదయ భాస్కర రావు, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, మొబైల్ నెం.91-9640993395, ఆఫీస్ ల్యాండ్ లైన్ నెం.040-41413305, ఇమెయిల్: udayabhaskar@paras.org.in. విచారణలు, నియమ నిబంధనలు, గైడెన్స్, షెడ్యూల్ ఆస్తి తనిఖీ, టైటిల్ డీడ్స్ కాపీల పరిశీలన మరియు ఇటీవల రుణభారాల సర్టిఫికేట్స్ పట్ల తగిన శ్రద్ధ వహించాలి మరియు ఇ-వేలం క్రింద టైటిల్ ఆస్తి గురించి తమకుతాము సంతృప్తి చెందవలెను.
పైన తెలిపిన షెడ్యూల్ చేసిన వేలం ఏ కారణంగానైనా విఫలమైతే SARFAESI చట్టం 2002లోని నిబంధనల క్రింద ప్రైవేట్ బ్రీచ్ ద్వారా ఈ నోటీసు ద్వారా వేలం క్రింద సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విక్రయించుటకు హక్కు PARAS కు కలదు.
పైన తెలిపిన తేదీన మరియు ఇతర వివరాల ప్రకారం అమ్మకం నిర్వహించుట గురించి M/s. MSR మెగా బయో పవర్ లిమిటెడ్ యొక్క రుణగ్రహీత/ తనఖాదార్లు/ హామీదార్లకు కూడా ఇది ఒక నోటీసు.

తేది: 29-01-2025. అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ M/s. పృథ్వి అస్సెట్ లీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

ఎన్నికల సమయంలో కొత్త డ్రామా

- కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్ధి
- సర్కారు అసమర్థత వల్ల తిట్లు తింటున్న అధికారులు
- పాత పనులకు మళ్లీ నిధులా?
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, జనవరి 31: స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కొత్త డ్రామాకు తెరలేపిదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల గ్రామసభల్లో ఏ ఒక్క పథకాన్ని కూడా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదని ఎద్దేవా చేశారు. కొందరికి అప్పటికప్పుడు అందజేసిన ప్రొసీడింగ్స్‌ను చూస్తే నవ్వు వస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు దాటినా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అధికారులు తిట్లు తినే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓటర్ల విశ్వాసాన్ని కోల్పోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ఆరు నెలల ముందు మంజూరైన పనుల్లో పురోగతి లేదన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం గతంలో తెచ్చిన రూ. 60 కోట్ల నిధులను ల్యాప్స్ చేసి, మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా అవే నిధులతో రైతులకు టెండర్లు పిలవడం సిగ్గుచేటన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని 179 గ్రామ పంచాయతీలకు కేవలం ఆరు గ్రామ పంచాయతీల్లో మాత్రమే లబ్ధిదారులను ప్రకటించారని, మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయలేదా అని పెద్ది ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రూ. 53.17 కోట్ల నిధులు తీసుకొచ్చానన్నారు. 650 పైచిలుకు పనులకు 360 పూర్తి చేశామన్నారు. మిగతా పనులు పురోగతిలో ఉన్నా వాటిని రిటర్న్ చేశారని పెద్ది ధ్వజమెత్తారు. గతంలో పని చేసిన 70 శాతం పనులకు మళ్లీ రూ. 10 కోట్ల నిధులు ఎలా మంజూరు చేసి ప్రొసీడింగ్స్ తెచ్చారని సుదర్శన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అధికారులు బాధ్యతగా వ్యవహరించకుంటే భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవని పెద్ది హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, బండి రమేశ్, పెండెం వెంకటేశ్వర్లు, గంప రాజేశ్వర్, పట్టణ, యూత్ ఉపాధ్యక్షుడు పెండ్యాల యాదగిరి, పైస ప్రవీణ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో బల్దియా వెనుకబాటు

- గ్రేటర్‌లో 50 శాతం దాటని సేకరణ
- మిగిలింది రెండు నెలలు
- టార్గెట్ల ఒత్తిడిలో బిల్ కలెక్టర్లు

వరంగల్, జనవరి 31: సొంత వనరులతో మనుగడ సాగించే బల్దియా ఆదాయ మార్గాల్లో వెనుకబడి పోతున్నది. ముఖ్యంగా బల్దియాకు ఆదాయ మార్గమైన పన్నుల సేకరణ అనుకున్న స్థాయిలో జరుగడం లేదు. మరో రెండు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న తరుణంలో పన్నుల వసూళ్ల లక్ష్యం సాధించడంలో విఫలం అవుతున్నది. ఇప్పటి వరకు 50 శాతం పన్నుల వసూళ్లు కాలేదు. ఆస్తి, నీటి పన్ను, ట్రేడ్ పన్నుల వసూళ్లలో ఏదీ పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నది. క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్లు చేసే బిల్ కలెక్టర్లకు చివరి నిమిషాల్లో టార్గెట్లు విధించడంతో ఒత్తిడికి గురవుతున్నారు. మొదటి నుంచి ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయకపోవడంతో చివరలో లక్ష్యం సాధించలేక పోతున్నారు. ఏటా ఇదే తరహాలో ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం సరిచేయడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటి వరకు పన్నుల వసూళ్లు 50 శాతం చేరుకోలేదు. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్నుల రూపేణా రూ.114.44 కోట్ల వసూళ్లు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ. 45.59 కోట్లు మాత్రమే వసూలైంది. ట్రేడ్ పన్నుల సేకరణలో సైతం ఆశించిన వసూళ్లు జరుగలేదు. గ్రేటర్ పరిధిలో 22,422 ట్రేడ్ లైసెన్స్‌లు ఉండగా, ఏడాదికి పన్నుల వసూళ్ల లక్ష్యం రూ. 9 కోట్లు ఉండగా, ఇప్పటి వరకు రూ. 4.21 కోట్లు వసూలైంది. నీటి పన్నుల వసూళ్లు అదే తరహాలో ఉన్నాయి. ట్రేడ్ పన్నుల వసూళ్లలో సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో గ్రేటర్‌లో వంద శాతం పన్నుల వసూళ్ల లక్ష్యం చేరుకోవడం సాధ్యం కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. రెండు నెలల్లో మరో 50 శాతం పన్నుల వసూళ్లపై అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. బకాయిపడ్డ బడా బాబులపై దృష్టి సారించాలి.

టార్గెట్లతో ఉద్యోగుల్లో ఒత్తిడి..

కింది స్థాయిలో ఉద్యోగులకు రోజు వారీ టార్గెట్లు విధించడంతో ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారు. క్షేత్రస్థాయిలో టార్గెట్లు సాధించలేక ఇబ్బందులు పడుతున్నారు. పన్నుల వసూళ్ల లక్ష్య సాధనలో కింది స్థాయి ఉద్యోగులపై కాకుండా ఆర్ఐ, ఆర్‌వోల స్థాయిలో టార్గెట్లు విధించాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమ పరిధిలో పన్నులు వసూలు చేస్తున్నామని, అయినా కొన్ని ప్రాంతాల్లో సేకరణ కష్టంగా మారుతున్నదని సిబ్బంది అంటున్నారు. నిరుపేదలు నివాస ముండే వెనుకబడిన ప్రాంతాల్లో పన్నుల వసూళ్లు ఆశించిన స్థాయిలో జరుగడం లేదని వాపోతున్నారు. రోజు వారీ టార్గెట్లు భయపెడుతున్నాయని అంటున్నారు.

దరఖాస్తుల పరిశీలనలో పురోగతి ఉండాలి: కమిషనర్

అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, జనవరి 31 : ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిశీలనలో పురోగతి సాధించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం ఆమె టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమీక్షించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్‌లో ఎక్కువగా టౌన్‌ప్లానింగ్‌కు సంబంధించిన వినతులు, ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు. 2024 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు డ్యాష్ బోర్డులో నమోదైన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రీవెన్స్ పోర్టల్‌లో సివిల్ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారాన్ని నవీకరించాలన్నారు. సివిల్ ఫిర్యాదులపై సిటీప్లాసర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారమయ్యేవరకూ ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని సూచించారు. డిప్యూటీ కమిషనర్ సర్టిఫికేషన్‌తో మాత్రమే అనుమతులు ఇవ్వాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రవీందర్, ఏసీపీలు శ్రీనివాస్‌రెడ్డి, రజిత, ఖలీల్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం..

క్రీడల్లో గెలుపోటములు సహజమని బల్దియా కమిషనర్ అన్నారు. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల విజేతలకు కౌన్సిల్ హాల్‌లో బహుమతులు ప్రదానం చేశారు. క్రికెట్ పోటీల్లో గెలుపొందిన ప్రజారోగ్య విభాగం టీమ్‌కు కప్ ఆమె అందజేశారు. ప్రతి మూడు నెలకోసారి క్రీడా పోటీలు నిర్వహించే అవకాశాన్ని పరిశీలిస్తానన్నారు. అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, హెచ్‌వో రమేశ్, ఎంహెచ్‌వో రాజేశ్ పాల్గొన్నారు.

బకాయిదారులపై దృష్టి సారించాలి..

పెద్ద మొత్తంలో పన్ను బకాయిలు ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. పన్నుల వసూళ్ల పురోగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన పన్నుల వసూళ్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం రెండు నెలలు మాత్రమే ఉందని, అలసత్వాన్ని వీడి ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లలో పురోగతి సాధించాలన్నారు. ప్రతి వార్డు అధికారి 200 మంది బడా బకాయిదారుల జాబితా రూపొందించుకుని పన్నుల వసూళ్లు చేయాలన్నారు. పన్నుల అధికారి రామకృష్ణ, రెవెన్యూ అధికారులు షహజాదీ బేగం, శ్రీనివాస్, యూసూఫొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: సీపీ

మాట్లాడుతున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

హనుమకొండ చౌరస్తా, జనవరి 31: ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేయాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా పిలుపునిచ్చారు. హనుమకొండ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్‌తోపాటు స్థానిక ప్రయాణ కండిషన్స్ కూడా గమనిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. గతేడాదితో పోల్చితే ప్రమాదాల శాతం తగ్గిందని, ముఖ్యంగా ఆర్టీసీ వారి పాత్ర గణనీయంగా ఉందన్నారు. ఆర్ఎం విజయ భాను మాట్లాడుతూ.. ప్రతి డ్రైవర్ ఒత్తిడి లేకుండా డ్రైవింగ్ చేయాలనారు. అనంతరం సర్వీస్‌లో ప్రమాదాలు జరగకుండా సుదీర్ఘంగా పని చేసిన ఉత్తమ డ్రైవర్లను సన్మానించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ మన్నన్ భట్ పాల్గొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు బహుమతులు అందజేశారు.

రిటైర్డు పోలీసులకు సీపీ సన్మానం..

సుబేదారి : వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను సీపీ సన్మానించారు. హనుమకొండలోని సీపీ కార్యాలయంలో రిటైర్డు ఎస్సైలు సారంగపాణి, రవీందర్, రమేశ్, గోవర్ధన్‌ను సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.

గ్రామాల విలీనాన్ని వ్యతిరేకించిన నాయకులు

నర్సంపేట, జనవరి 31: నర్సంపేట మున్సిపాలిటీలో గ్రామాల విలీనాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యతిరేకించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో ఎంపీటీసీల సర్దుబాటుపై సలహాలు, సూచనల కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు గ్రామాల విలీనా